# భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

● ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్





**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సత్యసాయి సేవా సమితి వారితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ మన పితరులు మొక్కలు నాటడం వల్ల నేడు మనం వాటి ఫలాలను అనుభవిస్తున్నామన్నారు. నేడు మనం మొక్కలు నాటితేనే మన ముందు తరాలు బాగుంటాయన్నారు. పెరుగుతున్న కాలుష్యానికి తగినన్ని మొక్కలు లేకపోవడం భూతాపం పెరిగి వర్షాలు సరిగా కురవడంలేదన్నారు, ఈ ప్రభావం వల్లే గ్లోబల్ వార్మింగ్ అధికమవుతుందన్నారు. పర్యావరణ పరంగా మారుతున్న తీవ్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు బి ఆర్ ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజు యాదవ్, శాంతినగర్, శ్రీనగర్ కాలనీ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, పోచారం కిష్టయ్య, కార్ రాజు, అజ్మత్ అజ్జు, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# డిబిఎల్ నిర్లక్ష్యంతో నీట మునిగిన పంట పొలాలు

● రాంపూర్ రైతుల ఆక్రందన





**హుజూరాబాద్, జూలై 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ – వరంగల్ మధ్య నిర్మిస్తున్న నేషనల్ హైవేమినహాయింపు రహదారి (బైపాస్ రోడ్డు) పనుల వల్ల హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రహదారి నిర్మాణ సమయంలో వర్షపు నీరు వెళ్లే మళ్లింపులు, కాల్వలను నిర్లక్ష్యంగా మూసివేయడంతో పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి. ఇప్పటికే వర్షాలకు పంట నష్టపోయిన రైతులు, ఇప్పుడు నిర్మాణ పనుల కారణంగా మరోసారి నష్టపోతున్నామని కన్నీటిపర్యంతమవుతున్నారు. "ఏ విధమైన ముందస్తు సన్నాహాలు లేకుండా నిర్మాణం చేపడితే మా నష్టానికి బాధ్యులెవరు?" అంటూ బాధితులు ప్రశ్నిస్తున్నారు. రైతుల వివరాల ప్రకారం, ఈ సమస్యపై సంబంధిత శాఖ సూపర్వైజర్లను అడిగినప్పటికీ సరైన సమాధానం లభించలేదు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టాన్ని తగ్గించడానికి తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, వరద నీటి నిష్క్రమణకు తగిన ఏర్పాట్లు చేసి, తమ పంటలను రక్షించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# పంబాల హక్కుల పరిరక్షణ సమితి కరీంనగర్ ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**కరీంనగర్, జూలై 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** పంబాల హక్కుల పరిరక్షణ సమితి కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోల భవనంలో జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియలో వివిధ రంగాల ప్రముఖులు నూతన కార్యవర్గంలో స్థానం సంపాదించుకున్నారు. నూతన కార్యవర్గంలో జిల్లా అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది గంట శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మాజీ సర్పంచ్ కొరిమి పీతాంబర్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపాధ్యక్షుడిగా గుంటి నవీన్ (ఉపాధ్యాయులు), సంయుక్త కార్యదర్శిగా గుంటి శిరిడి సాయిబాబా (సాఫ్ట్‌వేర్ ఉద్యోగి), కోశాధికారిగా గుంటి నరసింహస్వామి (ప్రభుత్వ ఉద్యోగి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా గుంటి రాజమౌళి (ఏఎస్ఐ, పోలీస్ శాఖ), గంట వెంకటయ్య (విశ్రాంత ఉద్యోగి), గుంటి భిక్షపతి (ప్రభుత్వ ఉద్యోగి), గంట అశోక్ సత్యనారాయణ (విశ్రాంత ఉద్యోగి) ఎంపికయ్యారు. అలాగే, గౌరవ సలహాదారులుగా కొరిమి నరసింహ స్వామి (విశ్రాంత జైలర్), ప్రవీణ్ కుమార్ (న్యాయవాది), విష్ణువర్ధన్ (వాణిజ్య పనుల శాఖ అధికారి), శ్రీధర్, రాములు, రవీందర్ తదితరులను నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ భవిష్యత్ కార్యాచరణ, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించింది. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగుల పదోన్నతులు, ఉన్నత చదువుల కోసం అవసరమయ్యే కుల, కమ్యూనిటీ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియను సులభతరం చేయడానికి మొదటగా సంబంధిత రెవెన్యూ అధికారులతో చర్చలు జరపాలని నిర్ణయించారు. వృత్తిపరమైన అంశాలు, ఇతర సామాజిక సమస్యలపై దశలవారీగా కార్యక్రమాలను రూపొందించి అమలు చేయనున్నట్లు నూతన కార్యవర్గం స్పష్టం చేసింది.

# గూడెం విష్ణువర్ధన్ రెడ్డి ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించిన కుటుంబీకులు







**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారి ప్రథమ కుమారుడు దివంగత గూడెం విష్ణువర్ధన్ రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జిఎంఆర్ అభిమాని ఎస్.కె పంతులు జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన గూడెం కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు. అనంతరం వర్తకులకు, రైతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, కుమారులు గూడెం విక్రం రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ వర్తక సంఘం ప్రతినిధులు, జిఎంఆర్ యువసేన సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ఆత్మీయ సభాకు ఆహ్వానం

● మత్స్యకారులు, ముదిరాజ్ సోదరులు , సానుకూలంగా స్పందించిన నీలం మధు



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల చిట్కుల్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం మధును అయన నివాసంలో ఉమ్మడి మహబూబ్ నగర్ లోని నాగర్ కర్నూల్ జిల్లా, ఉమ్మడి రంగారెడ్డిలోని వికారాబాద్ జిల్లా పరిధిలోని కొడంగల్ నియోజకవర్గానికి చెందిన ఎనిమిది మండలాల మత్స్యకార సంఘం నాయకులు నర్సప్ప, వెంకయ్య, రాకేష్, శ్రీను, హనుమంతు, ఆశప్ప, గోపాల్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సోదరులు మర్యాద పూర్వకంగా నీలం మదును కలిశారు. ఈ సందర్భంగా ఆగస్ట్ 3వ తేదీన కొడంగల్ నియోజకర్గంలో పెద్ద ఎత్తున్న నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి ముదిరాజ్ ఆత్మీయ సభకు, ర్యాలీకి సంబంధించిన విషయంపై నీలం మధు తో చర్చించారు. సానుకులంగా స్పందించిన నీలం మధు తన పూర్తి సహాయ సహకారాలు వారికి ఉంటాయని తెలియజేసారు.

# హుజురాబాద్‌లో 'జ్ఞాపకాల ఊరేగింపు' పుస్తకావిష్కరణ: మానవ సంబంధాలకు అద్దం







**హుజూరాబాద్, జూలై 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ ఆధునిక సమాజంలో సన్నగిల్లుతున్న మానవ సంబంధాలకు దర్పణంగా, సామాజిక సాహితీవేత్త, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ ఆవునూరి సమ్మయ్య రచించిన 'ఆవునూరి... అడుగుజాడల్లో... జ్ఞాపకాల ఊరేగింపు' పుస్తకం హుజురాబాద్‌లో ఆవిష్కరించబడింది. పలు వురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, కవులు, రచయితలు పాల్గొన్నారు. **ప్రముఖుల ప్రశంసలు:** వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్ మాట్లాడుతూ, 60 ఏళ్ల సబ్బండ వర్గాల మానవీయ సంబంధాలను సమ్మయ్య తన 256 పేజీల పుస్తకంలో సులభమైన శైలిలో పొందుపరిచారని, ఇది భావితరాలకు ఆదర్శమని కొనియాడారు. సికాస ఉద్యమ నేత హుస్సేన్ 1972లో జనసాహితి స్థాపన నుండి సమ్మయ్య సాహిత్య ప్రస్థానాన్ని వివరించారు. కవి, రచయిత పుప్పాల శ్రీరాం హుజూరాబాద్ గడ్డపై జరిగిన ఉద్యమ చరిత్రను, సమ్మయ్య రచన ప్రాముఖ్యతను వివరించారు. కవి కందుకూరి అంజయ్య హుజూరాబాద్ గడ్డపై విప్లవ ఉద్యమాలు, పత్రికల చరిత్రను గుర్తు చేశారు. కవి విప్లవ్ దత్ శుక్ల, మానవ హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య మాట్లాడుతూ, ఉద్యమాలను, మానవ సంబంధాలను పుస్తక రూపంలో నిక్షిప్తం చేయడం గొప్ప విషయమని, ఇది భావితరాలకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. **రచయిత కృతజ్ఞతలు:** రచయిత ఆవునూరి సమ్మయ్య తన జీవిత జ్ఞాపకాలను, అనుభవాలను, ఆప్యాయతలను పుస్తక రూపంలో తీసుకురావడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది ఉద్యమకారులు, కవులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# తన మిత్రుడు గూడెం విష్ణు వర్ధన్ రెడ్డి ద్వితీయ వర్ధంతి

● ఘన నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ యువ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్‌చెరు పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో, మిత్రుడు విష్ణు వర్ధన్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా పంతులు జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రవీణ్, నందు, మధు, అక్రమ్, సాయి రెడ్డి, మొయిజ్, ప్రణయ్‌తో పాటుఎమ్ పి ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖిద్మత్ బ్యాంక్ సేవలు అభినందనీయం

- ప్రశంసించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్






**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేద మధ్య తరగతి వారికి వడ్డీ లేకుండా లక్ష వరకు రుణాలు అందిస్తూ వారికి అండగా ఖిద్మత్ బ్యాంక్ నిలుస్తుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఖిద్మత్ బ్యాంక్ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంగారెడ్డిలో ఖిద్మద్ బ్యాంక్ ఖాతాదారులతో ఖిద్మత్ బ్యాంక్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖిద్మత్ బ్యాక్ అందిస్తున్న సేవలపై సమావేశంలో చర్చించి వివరించారు. ఖిద్మత్ బ్యాంక్ అభివృద్ధి చెంది ఇతర బ్యాంకులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఖిద్మత్ బ్యాంక్ వ్యవస్థాపకులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఆఫీసర్, లైసెన్స్ సర్వేయర్ పరీక్షలను పరిశీలించిన కలెక్టర్



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రామ పాలన అధికారి, లైసెన్స్ సర్వేయర్ పరీక్షలనుఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షలకు పెద్ద ఎత్తున అభ్యర్థులు హాజరయ్యారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదివారం పరీక్షలు నిర్వహిస్తున్న విధానాన్ని, పరీక్ష కేంద్రంను పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఆఫీసర్ పరీక్షకు 77 మందికి గాను 62 మంది, సర్వేయర్ లైసెన్స్ పరీక్షకు 160 మందికి గాను 129 మంది హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్వో పద్మజ రాణి, జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

